
2లో

## మహా కుంభమేళాకు తరలివచ్చిన నాగ సాధువులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 15 బుధవారం సంపుటి : 29 సంచిక : 13

# కార్యక్రమాలను అడ్డుకోవడమేంటి !

- ఇలాంటి రాజకీయాలు చేస్తున్నందుకు సిగ్గుపడాలి
- వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి




2లో

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (జనవరి 14):

రాజకీయ చరిత్రలో ఎక్కడా , ఎవరు ఏనాడు యువత కోసం కార్యక్రమాలను ఏర్పాటు చేసినా, వాటిని ఎవరూ అడ్డుకొనలేదని, ఇక్కడ కార్యక్రమాలను అడ్డుకున్న వారు ఇందుకు సిగ్గు పడాల్సిన అవసరం ఉందని వైయస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా యువత కోసం క్రికెట్ టోర్నమెంటు ఏర్పాటుచేస్తే వాటిని అడ్డుకున్న ఘనత స్థానిక టీడీపీ నాయకులకు మాత్రమే దక్కిందన్నారు. అధికారమే పరమావధి అన్న రీతిలో శాశ్వతంగా తామేదో ఉంటామన్న ఆలోచనలు స్థానికంగా ఉన్న నాయకుల్లో ఉందని, కానీ ఓటమి చెందిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని తాటిపర్తి వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజలు ఎవరిని గెలిపించారు అనే ఆలోచన లేకుండా అధికార దర్పం కోసం ప్రదర్శనలు చేయడం, ప్రతి కార్యక్రమాన్ని రద్దు చేయించడం, కార్యక్రమాలు జరగకుండా అడ్డుకొనడం,ప్రశ్నిస్తున్న వారిపై అనవసరపు కేసులు పెట్టించడం ఇదే ప్రస్తుతం అధికార పార్టీ నాయకుల దినచర్య గా మారింది అని ఎద్దేవా చేశారు. రాజకీయాలు శాశ్వతం కాదని, యువత అభ్యున్నతి కోసం తాను పండుగ సందర్భంగా టోర్నమెంట్ ని ఏర్పాటు చేస్తే, అధికారులు కనీసం ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన వ్యక్తి కి

# వైవీ సుబ్బారెడ్డిని కలిసిన

## దర్శి ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి, అన్నా కృష్ణ చైతన్య



అగ్ని న్యూస్,ఒంగోలు (జనవరి 14):

ఒంగోలు పట్టణంలోని మాజీ టిటిడి ఛైర్మన్,రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి ని దర్శి శాసన సభ్యులు,ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య లు సంక్రాంతి పర్వదినం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

## వైసీపీ రాష్ట్ర పోలింగ్ బూత్ సెక్రటరీగా పత్తి రవిచంద్ర




అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 14):

వైసీపీ అధినేత, మాజీ సి.యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి కేంద్ర పార్టీ కార్యాలయం

2లో

## వైభవంగా సంక్రాంతి పార్వేట ఉత్సవం - మండపం వద్ద భక్తజన సందోహం



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 14)

మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు సంక్రాంతి పర్వదినాన సంక్రాంతి మండపం వద్ద పారువేట ఉత్సవంలో పాల్గొన్నారు. ఆలయం నుండి ప్రత్యేకంగా అలంకరించిన పీఠంపై స్వామివారు విహరిస్తూ, పురవీధులలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సంక్రాంతి మండపం వద్ద అర్చక స్వాములు శ్రీపతి అప్పనాచార్యులు, ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి వారిని సంక్రాంతి మండపంలో తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలిరావడంతో సంక్రాంతి మండపం భక్తజన సంద్రంగా మారింది. పండుగ సెలవులకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మార్కాపురం వాసులు,తమ ఇలవేల్పు ను కల్లారా చూసుకునేందుకు సంక్రాంతి




మండపానికి బారులు తీరారు. దీంతో సంక్రాంతి మండప మైదానం భక్తులతో కిక్కిరిసిపోయింది. అనంతరం స్వామి వారు తిరిగి దేవస్థానానికి చేరుకోవడంతో కార్యక్రమం ముగిసింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి గొలమారు శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## మహా కుంభమేళాకు తరలివచ్చిన నాగ సాధువులు

మొదటి పేజీ తరువాయి

(అగ్ని ప్రతినిధి, ఉత్తరప్రదేశ్) ప్రయాగ్‌రాజ్ లో మహా కుంభమేళా అట్టహాసంగా సాగుతోంది. మంగళవారం తెల్లవారుజామున నాగ సాధువులుగుర్రాలపై త్రివేణి సంగమంలో అమృత స్నానం కోసం తరలివచ్చారు. వీరి కోసం యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసింది. కాగా నాగ సాధువులు ఎప్పటికీ నగ్నంగానే ఉంటారు. యోగా, తపస్సు,ధ్యానంతో శరీరంపై నియంత్రణ పొందుతారు. శరీరం పై బూడిద పూసుకుని కనిపిస్తారు. దీనివల్ల వారికి చలి, వేడి అనిపించదు.

## కార్యక్రమాలను అడ్డుకోవడమేంటి !

మొదటి పేజీ తరువాయి

మద్దతు తెలియజేసారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల విషయం తాను తప్పు పట్టడం లేదని అన్నారు. టోర్నమెంట్ లో ఊహించిన దానికన్నా కూడా నియోజక వర్గంలో సుమారు 80 టీములు పాల్గొన్నాయి అంటే ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. యువత కోసం తాను టోర్నమెంట్ను ప్రారంభిస్తే దానిని అడ్డుకున్నారని, ఆయనకు చెందిన సోషల్‌మీడియా ద్వారా పార్టీ జెండాలంటూ ప్రచురితం చేసి కక్ష తీర్చుకున్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా చెప్పిన సమయానికి రాష్ట్రం నుండి వచ్చిన గ్రూపులతో క్రికెట్ టోర్నమెంట్ పూర్తి చేస్తానని ఎమ్మెల్యే తాటిపర్తి తెలిపారు. రాజకీయాలు ఈ స్థాయిలో ఉంటాయని అనుకోలేదు అని అన్నారు. కేవలం ముడుపుల మత్తులో తేలుతూ సొంత పార్టీ వారిని ఇబ్బందులకు గురి చేస్తూ రాజకీయాలు చేసే వారిని రాజకీయ నాయకులు అంటారా అంటూ ఆయన ప్రశ్నించారు. ఎవరు ఏమీఅనుకున్న నియోజకవర్గ ప్రజల కోసం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని, పూర్తిస్థాయిలో కార్యక్రమాలను చేపడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను కార్యక్రమాలు చేపట్టిన పాఠశాలలో అధికారులను ఇబ్బందులు పెట్టి ఉన్నారని, అందుకే అధికారులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేకంగా క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశానని చెప్పారు. పోటీలు జరిపించడం మాత్రం పక్కా అంటూ చేతనైతే వాటిని అడ్డుకునే సత్తా ఉందా అంటూ ఆయన సవాల్ విసిరారు. అనంతరం పట్టణంలోని రాళ్లవాగు సమీపంలో గల మైదానంలో ఎమ్మెల్యే తాటిపర్తి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. కాగా టీడీపీ నాయకుల కుట్రల పట్ల యువత నిరసన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో శాసనసభ్యుల హోదాలో తాటిపర్తి ప్రారంభించిన ప్రతి కార్యక్రమాన్ని, కేవలం భయంతోనే అడ్డుకుంటున్నారని వార్తలు వినపడుతున్నాయి. ప్రోటోకాల్ పాటించని అధికారుల తప్పులు బయటపడతాయి అన్న నెపం తోనే ఆయన కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని నియోజకవర్గ ప్రజల సైతం బహిరంగంగానే అంటున్నారు.

## వైసీపీ రాష్ట్ర పోలింగ్ బూత్ సెక్రటరీగా పత్తి రవిచంద్ర

మొదటి పేజీ తరువాయి

సోమవారంవెల్లడించిన రాష్ట్ర పార్టీ పదవులలో మార్కాపురం పట్టణానికి చెందిన పత్తి రవిచంద్ర ను రాష్ట్ర పోలింగ్ బూత్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. పత్తిరవిచంద్ర గతంలో మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ జెసిఎస్ కన్వీనర్ గా , నియోజకవర్గ కన్వీనర్ గా వ్యవహరించారు. అనంతరం 2024 ఎలక్షన్స్ లోపార్టీ తరపున మార్కాపురం, గిద్దలూరు రెండు నియోజకవర్గాల ఎలక్షన్ ఇంచార్జిగా సమర్థవంతంగా పనిచేయడం జరిగింది. అది గమనించిన జగనన్న రాష్ట్ర కార్యదర్శిగాఅవకాశం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పత్తి రవిచంద్ర మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తానని ,పార్టీ పటిష్టతలో భాగం అవుతానని తెలిపారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబుకు, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కే.పి నాగార్జున రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నెహ్రూ బజార్ షిర్డీ సాయి మందిరం ఆధ్వర్యంలో 800 మందికి వస్త్రదానం







అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 14):

సంక్రాంతి పర్వదిన సందర్భముగా నెహ్రూ బజార్ శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం, శివాలయం నందు విశేష పూజలు నిర్వహించారు. తదుపరి సేవా కార్యక్రమంలో భాగముగా సుమారు 800 మంది పేదలు, వృద్దులు,వికలాంగులకు, సాధు సన్యాసులకు దాతల సహాయ సహకారాలతో దాతలచే వస్త్ర దానము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు పాల్గొని పలువురికి వస్త్రదానం చేశారు. ఆ తదుపరి అందరికి ప్రసాద వినియోగం జరిగినది. మందిరం కార్యదర్శి గోపాలుని హరిహరరావు,ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, కోశాధికారి పి ఎల్ ఎన్ వి నాగ రాజు, వైస్ ప్రెసిడెంట్ రామడుగు నాగ గోపి, జాయింట్ సెక్రటరీ కరీం బాషా, కమిటీ సభ్యులు గోపాలుని కృష్ణ మోహన్, పెద్దన్న, పాలుట్ల మల్లికార్జున రావు, వెంకటేశ్వర రెడ్డి, సూరే నాగేశ్వరరావు, సాయిబాబా, మధు,పిచ్చి రావు, చెన్న కేశవులు యువజన కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు. మందిరం మేనేజర్ అంగం సతీష్ నాయుడు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## మాదక ద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం




అగ్ని న్యూస్,కొనకనమిట్ల (జనవరి 14):

మండలం లోని మునగపాడు గ్రామంలో నాటు సారా, గంజాయి ఇతర మాదక ద్రవ్యాల గురించి వాటి వల్ల కలిగే దుష్ఫలితాలను గురించి పొదిలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి అరుణకుమారి వివరించారు. గ్రామంలో ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలా ఎవరైనా మద్యం అమ్మకాలు జరిపితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై వి.సైమన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## లేఔట్లు, భవన నిర్మాణాల అనుమతులు ఇక పంచాయితీ, మున్సిపాల్టీలదే!




(అగ్ని ప్రతినిధి, అమరావతి)

లేఔట్లు, భవన నిర్మాణాల అనుమతులు ఇక నుంచి పంచాయితీ, మున్సిపాల్టీలకు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 3 ఎకరాల వరకు లేఅవుట్ అనుమతులు స్థానిక సంస్థలకే అని ప్రభుత్వం స్పష్టం చేసింది. 3 ఎకరాల పైబడిన లేఔట్లకు డీటీసీపీ అనుమతి తప్పనిసరి అని,గ్రామాల్లో పంచాయతీలు 300 చ.మీ.లు ఫ్లాట్,10 మీ.ల ఎత్తు నివాస భవనాల వరకు అనుమతి ఇవ్వవచ్చు అని తెలిపింది. స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది.

## గిద్దలూరు లో నాగుపాము హల్ చల్..!



అగ్ని న్యూస్,గిద్దలూరు (జనవరి 14):

పట్టణంలోని రాచర్ల రోడ్డు వద్ద గల వెంకటేశ్వర కాలనీలో మంగళవారం నాగుపాము కలకలం సృష్టించింది. అది గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఎఫ్ ఆర్ ఓ మధు ప్రియాంక ఆదేశాల మేరకు డిఆర్ఓ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో రెస్క్యూటీమ్ ప్రసాద్ , శివ అక్కడికి చేరుకొని చాకచక్యంగా నాగుపాముని పట్టుకొని సురక్షితంగా స్థానిక అటవీ ప్రాంతంలోకి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎక్కడైనా విష సర్పాలు, పాములు కనిపిస్తే తమ రెస్క్యూటీమ్ కి తెలియపరిస్తే వెంటనే అక్కడికి చేరుకొని వాటిని పట్టుకుంటామని, ప్రజలు ఎవరు భయాందోళన చెందనవసరం లేదని అటవీ శాఖ అధికారులు తెలియజేశారు.

## ఆనందంలో భుజం పై చేయి వేయటమే కాదు బాధలో భుజం తట్టి వెన్నంటి ఉండేదే స్నేహం



అగ్ని న్యూస్,తర్లుపాడు (జనవరి 14):

మండల కేంద్రం తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-1997 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తున్నారు. తన బాల్య మిత్రుడితో బాల్యంలో ఆడుకుని భుజం పై చేయి వేసి నడవటం మాత్రమే స్నేహబంధం అని అనుకునే ఈ రోజుల్లో స్నేహితుడి ఆనందంలోనే కాదు బాధలో కూడా భుజం తట్టి అండగా నిలుస్తున్న స్నేహబంధంగా నిలిచారు. విషయానికి వస్తే చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తమ స్నేహితుడు గట్ల బాల కాశీరెడ్డి ప్రమాదవశాత్తు అనారోగ్యం పాలవడంతో తమ మిత్రున్ని కలిసి 10వతరగతి బ్యాచ్ 1996-97 ఆధ్వర్యంలో 27000 రూపాయల విలువైన నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. కొన్ని నెలల క్రితం 20వేల నగదు ని కూడా అందజేశారు. ఇలాంటివి చేయడానికి దోహద పడిన డైమండ్ జూబ్లీ కార్యక్రమానికి ఎల్లప్పుడూ రుణ పడి ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో గట్ల కాశిరెడ్డి మిత్రబృందం కాశిరెడ్డి, బొబ్బిలి, యాసిన్, శ్రీకృష్ణ,రమేష్, సత్తార్, జయపాల్ రెడ్డి, వీర నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనం వేలాది గా తరలి వచ్చిన భక్తులు








అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 14) :

శ్రీ అయ్యప్ప స్వామీ దేవస్థానము నందు మకర సంక్రాంతి పండగను పురస్కరించుకొని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం లో స్వామి వారి పూజా కైంకర్యము లు ఎలా నిర్వహిస్తారో, అదే విధంగా మార్కాపురం అయప్ప స్వామి ఆలయం నందు స్వామివారికి పంచామృత అభిషేకంలు, పుష్పాభిషేకం లు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల దర్శనార్థం శబరిమలై అయ్యప్ప స్వామి మకర జ్యోతి దర్శనం మాదిరిగా, అయప్పస్వామి ఆలయము నందు మకరజ్యోతి దర్శనం ఏర్పాటు జరిగినది. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తమకోర్కెలు తీర్చమని కర్పూరం సమర్పించి కోర్కెలు తీర్చమని వేడుకొన్నారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటి ఆధ్వర్యములో మకరజ్యోతి పూజ కార్యక్రమములు ఏర్పాటుచేసారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదంలు స్వీకరించినారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## శబరిమలలో మకరజ్యోతి దర్శనం...

# పులకించిన భక్తులు




### - పొన్నాంబలమేడు కొండల్లో దివ్య జ్యోతి దర్శనం

### - అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన శబరి గిరులు

(అగ్ని ప్రతినిధి,కేరళ)

జీవితంలో ఒక్కసారైనా శబరిమలలో మకర జ్యోతి (మకర విళక్కు) దర్శనం చేసుకోవాలని అయ్యప్ప భక్తులు కోరుకుంటారు.ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినా శబరిమల లోని పొన్నాంబలమేడు కొండల్లోని కందమల శిఖరంపై అయ్యప్ప స్వామి దివ్య జ్యోతి దర్శనమిస్తుంది. సంక్రాంతి పండుగ నేపథ్యంలో, సాయంత్రం పొన్నాంబలమేడు కొండల్లో మకర జ్యోతి దర్శనమిచ్చింది. ఈ జ్యోతిని స్వామివారి అంశగా భావించే అయ్యప్ప భక్తులు ఈ దృశ్యాన్ని చూసి పరవశించిపోయారు. మకర జ్యోతి కనిపించడంతో శబరిమల గిరులు అయ్యప్ప నామస్మరణతో మార్మోగిపోయాయి. మకర జ్యోతిని ప్రత్యక్షంగా 1.5 లక్షల మంది భక్తులు దర్శించుకుంటారని అంచనా కాగా, అవాంఛనీయ ఘటనలు జరగకుండా శబరిమల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే అన్నా ని కలిసిన రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి పత్తి రవిచంద్ర





అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 14):

వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శిగా నియమితులైన పత్తి రవిచంద్ర మంగళవారం మాజీ ఎమ్మెల్యే, వైకాపా సమన్వయకర్త అన్నా రాంబాబు ని మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీలో క్రియాశీలక పదవికి తనను ఎంపిక చేసినందుకు, పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి కి సిఫారసు చేసిన అన్నా రాంబాబు కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.రవిచంద్రను, రాంబాబు అభినందించి,పార్టీ అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.రవి వెంట వైకాపా నాయకులు ఉత్తమ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## గాయపడ్డ వారిని ఆస్పత్రిలో చేరిస్తే రూ.25,000

(అగ్ని ప్రతినిధి, న్యూఢిల్లీ)



రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారిని గోల్డెన్ అవర్ (తొలి గంట) లో ఆస్పత్రికి చేరిస్తే ఇచ్చే రివార్డును కేంద్రం పెంచనుంది. గుడ్ సమరిటన్స్ (ఉత్తమ పౌరులు)కు ప్రస్తుతం ఇచ్చేరూ.5 వేలను రూ.25వేలకు పెంచుతామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. గాయపడ్డ గంటలో చికిత్స అందితే బాధితులు కోలుకునే అవకాశం ఎక్కువ.అందుకే దీన్ని గోల్డెన్ అవర్ అంటారు. కేసులు, తదితర భయాలతో క్షతగాత్రులను చాలామంది ఆస్పత్రులకు తీసుకెళ్లట్లేదు.

## జనసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంట్ ని ప్రారంభించిన రాచర్ల ఎస్సై కోటేశ్వరరావు



అగ్ని న్యూస్, గిద్దలూరు (జనవరి 14):

రాచర్ల మండల స్థాయిలో జనసేన నాయకుడు శంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ టోర్నమెంటును రాచర్ల ఎస్సై కోటేశ్వర రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం టిడిపి నాయకులు తహేర్ భాషా,పంక మాధవ్, రంగస్వామి రెడ్డి,రహమతుల్లా,ఆఫీస్ ఖాన్, నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు అలిశెట్టి వెంకటేశ్వర్లు,రవితేజ, చిన్న, శివ, లంక జనార్ధన్, కృష్ణ ఓన్నూరు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధ్బంగా ఎస్ఐ మాట్లాడుతూ టోర్నమెంట్ లో ఎటువంటి గొడవలకి తావు లేకుండా ఆనందకరంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలనినిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులకి మంచి కార్యక్రమం చేపట్టినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. తర్వాత టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)